AIDS info net www.aidsinfonet.org

SAATHII Solidarity and Action Against The HIV Infection in India

# హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్.పి.వి)

# HUMAN PAPILLOMA VIRUS (HPV) Fact Sheet No. 510

**హెచ్.పి.వి.అంటే ఏమిటి?**

హెచ్.పి.వి వైరసులు 100 పైగా రకాలు ఉన్నాయి. వాటిని హ్యూమన్ పాపిల్లా వైరస్ అంటారు. హెచ్.ఐ.వి ఉన్న స్త్రీలలో 77% స్త్రీలకు హెచ్.పి.వి వైరస్ ఉన్నది. అని ఒక అద్యయనంలో తెలుసు కున్నారు. కామ వికారాల వలన హెచ్.పి.వి సహజంగా అంటుకుంటుంది. 15 సం॥ నుండి 49 సం॥ మధ్య వయస్సు ఉన్న 75% మంది ప్రజలలో ఎదో ఒక హెచ్.పి.వి వ్యాధి ఉన్నదని ఒక అంచనాలో నిర్ణయించారు.

కొన్ని రకాల హెచ్.పి.వి కేసులలో చేతులు మీద కాని పాదాల మీద కాని పుండ్లు అవుతుంటాయి. చేతులకు పాదాలకు వచ్చే వ్యాధి సంక్రమణ సాధారణంగా కామ వికారాల వల్ల అంటుకోదు. చాలా రకాలలో హెచ్.పి.వి. కారణంగా ప్రత్యుత్పత్తి అవయవాల మీద పుండు వస్తాయి. హెచ్.ఐ.వి వున్న రోగులలో మలశయ ద్వారము మీద మరియు ప్రత్యుత్పత్తి ద్వారం మీద పుండ్లు చాలా ఎక్కువగా వస్తాయి. హెచ్.పి.వి. నోటిలోను, నాలుక మీద మరియు పెదాల మీద కూడా పుండ్లు వచ్చి సమస్యలు కలుగ చేస్తుంది.

హెచ్.పి.వి కారణంగా కణాల పెరుగుదల అసాధారణంగా ఉంటుంది. ఈ కణాల అసాధారణ పెరుగుదలను డిస్‌ప్లాసియా అంటారు. ఈ డిస్ ప్లాసియా పురుషులలోను స్త్రీలలోను ప్రత్యుత్పత్తి అంగాలకు సంబంధించిన క్యాన్సరుగా మారే అవకాశం ఉంది.

ఇంటర్ ఎపితిలియల్‌నియే ప్లాశియ అంటే అసాధారణమైన కొత్త కణాల పెరుగుదల ఇదే సమస్య గొంతు దగ్గర వస్తే గొంతు నియేప్లాశియ (Cervical Intraepithelial Neoplasia) అంటారు. ఈ సమస్య ఎక్కువగా హెచ్.ఐ.వి రోగులలో కనిపిస్తుంది.

**హెచ్.పి.వి ని ఏవిధంగా తెలుసుకోవచ్చు?**

అసాధారణంగా కణాల పెరుగుదల లేక జన నేంద్రియాల దగ్గర పుండ్లు వస్తే దానిని హెచ్.పి.విగా నిర్ణయిస్తారు. పాప్‌స్మియర్ అనే పరీక్ష చేయటం ద్వారా తెలుస్తుంది. ఇది ఆడువారిలో గర్భాశయం క్రింద భాగమును పరీక్షించుటకు ఉపయోగిస్తారు. ఇది ఆడవారిలోను మరియు పురుషులలోను మలా శయంను పరీక్షించుటకు ఉపయోగిస్తారు. దీనితో ఇన్‌ఫెక్షను ఉన్న స్థానంలో రుధి కణాలను తీసి గ్లాసు స్లైడు మీద పెట్టి పరీక్ష చేస్తారు.

పాప్‌స్మియర్ పరీక్ష సరిగ్గాలేనప్పుడు రిఫ్లెక్స్ హెచ్.పి.వి.పరీక్ష కూడా చేస్తారు. దీనివలన ఏ రకమైన హెచ్.పి.వి ఉన్నది. ఎవరికి ఏ పరిస్థితిలో ఉన్నది మరియు ఎవరి మీద ఎక్కువ శ్రద్ధ చూపాలి అన్నది తెలుస్తుంది.

చాలా అధికంగా వ్యాధి భారం ఉన్న వ్యక్తులకు మల ద్వారము మరియు జనన ద్వారంకు సంబంధించిన పరీక్షలు ప్రతి సంవత్సరం చేయాలి. అని కొంతమంది వైద్య నిపుణులు చెప్తారు.

**సంక్రమణ**

1. మలాశయం ద్వారా చేయు వ్యక్తులలోను

2. జనన ద్వారంలో అసాధారణంగా కణాల పెరుగుదల కలిగిన స్త్రీలు

3. సీడీ కణాలు 500 కన్నా తక్కువ కల వ్యక్తుల లోను

4. అధిక వ్యాధి భారం కలిగిన వారు

హెచ్.పి.వి సంక్రమించిన కొన్ని రోజుల నుండి నెలలలోపు మర్మాంగాల దగ్గర క్యాన్సరుకు సంబంధించిన పుండ్లు కనిపిస్తాయి. ఒక్కోకసారి అవి మాంసం ముద్దలాగా, చిన్న కాలాప్లవర్‌లాగా కనిపిస్తాయి. అవి కొంత సమయంలో పెద్దవి అవుతాయి.

మీ వైద్యుడు మర్మాంగాల మీద వచ్చే పుండ్లను చూసి చెప్పుయగలడు ఒక్కోకసారి ఆనోస్కోపుని కూడా పెట్టి మర్మాంగాలను పరీక్షిస్తారు. అవసరము అనిపిస్తే పుండు యొక్క సాంపిలు కణాలను తీసి మైక్రోస్కాప్ క్రింద పెట్టి పరీక్షలు చేస్తారు. ఈ పరీక్షను బైయాప్సీ అంటారు.

క్యాన్సరును కలుగ చేయు హెచ్.పి.వి వైరస్ మర్మాంగాలపైన వచ్చేపుండ్లును కలుగచేయదు. కాని కొన్ని సమయాలలో ఈ పుండు ఉంటే ఇవి క్యాన్సరు కలుగ చేయు వైరస్ వలన కూడా కావచ్చు.

**హెచ్.పి.వి సంక్రమణంను ఆపగలమా**

హెచ్.పి.వి. వ్యాధి లేదా వైరస్సు ఉందని చెప్పటం సులువు కాదు కొన్ని సార్లు హెచ్.పి.వి. లక్షణాలు లేని వారుకూడా వ్యాధి విస్తరించుటకు కారణం అవుతాయి.

హెచ్.పి.వి వ్యాధి సంక్రమణు ఖండోమ్స్ పూర్తికా నిరోధించలేవు. ఖండోము క్రింద మూసుకోని ప్రదేశంలో ఉన్న పుండ్ల వలన కూడా వ్యాపిస్తుంది. హెచ్.ఐ.వి వ్యాధి ఉన్న పురుషులు, స్త్రీలు ఎప్పటికప్పుడు పాప్‌స్మియర్ పరీక్షలు చేయించుకోవాలి. ఎద్దైన అసాధారణ కణాల పెరుగుదల వుందేమో తెలుసుకొని ముందు జాగ్రత్తలో ఉండాలి. ఒకవేళ ఉన్నదని ఏపరీక్షలోనైన తెలిస్తే అవసరం అయిన వైద్యం చేయించుకోవాలి.

**హెచ్.పి.వి కి ఏవిధమైన వ్యాధి నిరోధక చర్యలు తీసుకోవాలి (వైద్యం)?**

హెచ్.పి.వి వ్యాధికి కావలసిన డైరక్టు వైద్యం లేదు. కొన్ని సందర్భాలలో హెచ్.పి.వి తగ్గినప్పటికి మళ్ళీ తిరగబడే అవకాశాలు ఉన్నాయి.

**అసాధారణంగా పెరిగిన కణములను మరియు పుండ్లను తీసేయవచ్చు అందుకు అనేక మార్గాలు ఉన్నవి అవి ఏవి అంటే?**

1. వాటిని కరెంటు సూది ద్వారా కాని లేజరు తోకాని కాల్చివేయవచ్చు.

2. ద్రవరూపంలోని నైట్రొజన్‌తో గడ్డ కట్టించవచ్చు.

3. కెమికల్స్‌తో వైద్యం చేయవచ్చు.

ఈ పుండ్లను తగ్గించుటకు చాలా తక్కువగా ఉపయోగించు వైద్యం ఎమిటి అంటే?

5-ఎఫ్‌యు (5-ఓఏ) అను మందు మరియు ఇన్‌టర్ - ఫెరన్ ఆల్ఫా మందు ఇది కొత్తగా కనుకున్నారు. దీనిని కూడా వాడవచ్చు.

హెచ్.పి.వి జబ్బు (సంక్రమణ) తగ్గటానికి చాలా కాలం ఉంటుంది. గడ్డలు మరియు పుండ్లు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువ.

ఇది ఉన్నదని తెలిసిన వెంటనే వైద్యం మొదలుపెడితే ఈ సమస్య విస్తరించ కుండా ఉండ టానికి లేక తిరగి రాకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది.

చివరిగా....

మానవ పాపిలోమా వైరస్సు (హచ్.పి.వి) సాధారణంగా సంక్రమిస్తుంటాయి. మర్మావయవముల దగ్గర మరియు మలాశయం దగ్గర వచ్చే లేక సాధారణంగా పెరిగిన గడ్డలకు అనేక రకాల హెచ్.పి.వి వైరస్‌లు కారణం అవుతాయి. ఈ అసాధారణ కణపెరుగుదల వలన కొన్ని సార్లు క్యాన్సర్ రావచ్చు. మర్మావయవాల దగ్గర వచ్చే హెచ్.పి.వి. జబ్బులు కామ వికరాల (సంక్రమణ) వలన అంటుకుంటాయి. హెచ్.ఐ.వి. రోగులలో హెచ్.పి.వి. వ్యాధి చాలా కాలం ఉంటుంది.

పాప్‌స్మియవర్ పరీక్ష ద్వారా అసాధారణ కణాల పెరుగుదలను గుర్తించవచ్చు. హెచ్.పి.వి. వ్యాధి సోకినప్పుడు పుండ్లు మరియు అసాధారణ కణ పెరుగుదల కనపడగానే వైద్యం మొదలు పెట్టాలి. లేకపోతే వ్యాధి ఎక్కువ అయ్యే అవకాశం మరియు తిరగపడే అవకాశం ఎక్కువ.

మరింత సమాచారం కొరకు

htpp://www.thehpvtest.com/